

# ఆత్మవంచన

సి.డి.ఎస్. రామయ్య

ఎదురుచూడని విధంగా ఎదురయిన ఆ ముఖాన్నీ, ఆ ముఖం ఉన్న శరీరాన్నీ—కన్నార్పకుండా పరిశీలనగా చూశాను.

అవును, నేను కలుసుకోవాలనుకున్న వ్యక్తే, అతడు!

చేతిలో కొన్ని పత్రికలతో, నిరసమైన నడకతో, నా ముందుగా నడిచివస్తున్న అతడు, నావేపు చూడనైనా చూడకుండా, ఆలోచనగా నన్ను దాటి వెళ్ళిపోయాడు.

జరిగిందేమిటా అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఆలోచించుకున్నాను. ఒకవేళ అతను నన్ను గుర్తించలేదేమో?!

ఎలా గుర్తిస్తాడు, అతనుమాత్రం? ఏడేళ్ళ తర్వాత అతన్ని కలుసుకోబోతున్న నా లోని మార్పులను అతను గుర్తించలేకపోవడానికి బోలెడన్ని అవకాశాలున్నాయి.

వెనుదిరిగి నడిచి, అతని వెనకచేరి, అతని భుజం మెల్లగా తట్టి—"రాజా!" అని పిలిచాను.

*భార్యకు భర్తే సర్వస్వమూ. లోకంలో భర్తకు గౌరవ ప్రతిష్ఠలు చేకూరడం కన్న భార్య కోరదగిన దేముంటుంది? అది భర్తకూ ఆనంద దాయకమే. అయినా ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడు గౌరవప్రతిష్ఠలకు తగు విలువ లభించడం సంభవం కాదేమో!*

# ఆత్మ వంచన

రాజారావు ఆగాడు. వెనుదిరిగి నావేపు చూశాడు. అతని చూపుల్లో ఎన్నో ప్రశ్నార్థకాలు అవతరించాయి.

అతని వాలకం నాకు నవ్వు పుట్టించింది. మెల్లగా నవ్వుకున్నాను.

“నన్ను మరిచిపోయావట్రా, రాజా?” అని ఒక్క నవ్వు నవ్వాను.

నా కంఠం గుర్తించి వుండాలి. లేకపోతే నన్ను అంత తేలికగా, త్వరగా గుర్తించి వుండేవాడు గాడు.

“ఓరి, సింహం—నువ్వట్రా?” అని ప్రశ్నించి, ముఖమంతా నవ్వు నింపుకున్నాడు రాజారావు.

“నయం! నా పేరేనా జ్ఞాపకముంచుకున్నావ్” అని చురుకుగా అన్నాను.

“నరసింహం, ఎంతకాలానికి కనిపించావోయ్! నిజంగా నివ్వీలోకంలో లేవనే అనుమానించాను. కాని బ్రతికే వున్నావు!” అన్నాడు రాజారావు.

అతని వెకిలి మాటలూ, చిలిపి మాటలూ విని ఎంతకాల మయింది? మనస్సుకు తృప్తి కలిగించేంతవరకూ అతని మాటలు వింటూ వుండాలనిపించింది నాకు.

“ఎలా ఉన్నావోయ్! బాగున్నావా? ఉద్యోగమూ, అదీ ఎలావుందీ?” అని ప్రశ్నించాడు రాజారావు.

“ఏదో ఒక విధంగా వుంది.”

“తృప్తి, అసంతృప్తి—ఈ రెంటిలో ఏ విధం?”

“మొదటిరకం!”

“సంతోషం! సావకాశంగా మాట్లాడుకుందాం గాని, రా—యింటికి వెడదాం” అన్నాడు రాజారావు.

ఇద్దరం నడక ప్రారంభించాం.

“రాజా! పదేళ్లనాడు ఎలావుండేవాడివో, ఇప్పటికీ అలాగే వున్నావేమిట్రా? నిన్ను చూస్తే నాకు నవ్వువస్తోంది!” అన్నాను.

“ఎందుకూ?” అన్నాడు రాజారావు.

“చేతినిండా సంపాదిస్తున్నావు. నిన్నుచూసి నలుగురూ గౌరవంచూపేలా జీవిస్తున్నావు. ఆ ఆనందానికైనా నీ శరీరం కొంత మొద్దుబారి వుంటుందని అనుకున్నాను. కాని, నే ననుకున్నట్టు ఏదీ జరుగలేదు...”

“నా శరీరం గురించిన మాట అటుంచు. కాని, చేతినిండా సంపాదిస్తున్నానని నువ్వు ఎందుకనుకుంటున్నావో?”

అతని ప్రశ్న నాకు విచిత్ర మనిపించింది. ఏదో చెప్పకుండా దాస్తున్నాడన్న అనుమానం తప్ప, మరో అభిప్రాయం నాలో పుట్టుకురాలేదు.

“ఎందుకోయ్— నటిస్తున్నావు?— నిన్ను గురించి ఆంధ్ర లోకానికే తెలుస్తున్నప్పుడు నాకుమాత్రం తెలియదేమిటి?” అన్నాను.

“నువ్వంటున్న దేమిటో నాకిప్పు డర్థమయింది. పత్రికలలో నా రచలనను గురించేగదూ, నువ్వంటున్నావు? అదేం గొప్పగాదులే! ఒట్టి సరదాకోసం!”

“అయితే సరదాకోసం డబ్బు గుంజాకుంటున్నా వన్న మాట. భలేవాడివిలే! మొన్నీ మధ్య నువ్వు రచించిన ‘రంగుటద్దాలు’ అనే నవలకు భారత ప్రభుత్వం బహుమానం యిచ్చిందని చదివాను. అవునా?”

“అవు ననుకో!

“అదేమిటీ—మధ్య ‘అనుకో’?”

“మరేం లేదు.”

‘అయితే, ఆ బహుమానం గుంజాకునీ, అసంతృప్తి పడుతున్నావేం? నీ రచనకు ఆ బహుమానం చాలదనుకుంటున్నావా?”

రాజారావు నా మాటలు విని నా ముఖంలోకి పరామర్శగా చూశాడు. అతని ముఖంలో నోరు విప్పి చెప్ప లేనంతటి ఆవేదన నిండివున్నట్టు అనిపించింది నాకు. ఆ అనుభూతి? మరుగు పరుచుకో ప్రయత్నిస్తూ, అతని కనురెప్పలు వేదనగా రెపరెపలాడాయి.

“అలా వున్నావేం రాజా?” అని ప్రశ్నించాను.

“సింహం! ఆ విషయం గురించి, దయచేసి నన్నిప్పుడేమీ అడగకు! నా మనస్సేం బాగుండడం లేదు” అన్నాడు పేలవంగా.

ఎందుకో అనుకున్నాను. నన్ను సందేహం ఆవహించింది. వూకొట్టాను.

“అలాగేలే! నువ్వు నా చిన్ననాటి స్నేహితుడ వన్న అభిమానంతో భారత ప్రభుత్వం బహుమానాన్ని అందుకున్నందుకు నిన్ను నేను అభినందిస్తున్నాను” అన్నాను.

‘థాంక్యూ’ అంటాడనుకున్నాను, రాజారావు. కాని, ఉస్సురుమని నిట్టూర్పు విడిచి, మౌనం వహించాడు.

అతని పరిస్థితి నా కర్థం కాలేదు. ఆ విషయమై అతన్ని ప్రశ్నించాలనిపించలేదు గూడా! కొన్ని క్షణాలు మౌనంగా నడక సాగించి బస్సు స్టాపుకు చేరాము.

సంధ్యా సమయం కాబట్టి, మానవ క్రీనీడల రద్దీ అధికంగావుంది. ఇళ్లు చేరదలచిన నౌకరీ హృదయాలు, తాము ప్రయాణం చేయదలచిన శకటాలకోసం బారు లుతీరి వరుసగా నిల్చున్నాయి.

వరుసలో నిల్చున్న రాజారావు— “రావోయ్ క్యూలో నిలబడు!” అన్నాడు.

అతనితో వెళ్లాలనిపించింది. కాని మరో బాధ్యత నన్ను వెళ్లనీయకుండా ఆపుచేసింది. అది—పెళ్లిచూపులకై వచ్చిన నేను ఇంకొక అక్కడికి చేరుకోవలసి వుంది.

“రాజా! క్షమించవోయ్! ఇప్పుడు నీతో రాలేకపోతున్నాను. నేను అవసరంగా వెళ్లితీరాలి!”

రాజారావు మాట్లాడ లేదు. బాధగా—‘సరే’ నన్నట్లు తలవూపాడు. అతనికి నిజంచెప్పి సంతోష పెట్టాలనిపించింది. నేను పెళ్లి చూపులకు వెళ్లబోతున్నానన్న విషయాన్ని నలుగురికీ వినబడని విధంగా తెలియజేశాను.

రాజారావు బలంగా నా వీపుమీద కొట్టాడు.

“మొదటే చెప్పావుగాదేం, పిడుగూ! వెళ్లి చూసి ముహూర్తం నిశ్చయం చేసుకురా! రేపు ఉదయం మాయింటికి వస్తావుగదూ! నీకోసం వేచి వుంటాను” అన్నాడు.

నా వీపును ఒక్కసారి తడుముకున్నాను. చిన్నతనంలో అతని దెబ్బలకు కొయ్యబారిన నా వీపు కొన్నేళ్ల తర్వాత అతని దెబ్బకు చురుకుదనం పొందింది.

బస్సు వచ్చింది.

రాజారావు బస్సులో కూర్చున్నాడు.

* * *

మద్రాసులాంటి మహానగరంలో—చిరునామాను చేతబట్టుకొని, కావలసిన ఇల్లును కనుక్కోవడం అంత తేలికైన విషయం కాదు. అది నగరవాసంలోని స్థితి! మనుష్యుల్లాగ మనుష్యులున్నట్లు ఆ పేరున్న వీధులే అనేకం వుంటాయి. అల్లాగే వ్యక్తుల పేరు కూడానూ!

అయితే నామిత్రుడు రాజారావు యిల్లు కనుక్కోడానికి నే నంతగా శ్రమ పడలేదనే చెప్పవచ్చు. అంతకు ముందునుంచీ నా దగ్గరుండి పోయిన చిరునామా వెతుక్కోబోయిన నాకు పేరుమోసిన పురుషుడు గాబట్టి, రాజారావు యిల్లు ఇంతలో తెలిసిపోయింది.

అయింటి పై భాగంలో అద్దెకు వుంటున్నారని తెలిసి, వీధివేపుగా వున్న మెట్లను ఎక్కి, ముందుగా వున్న గుమ్మందగ్గరికి వచ్చి, మూసి వున్న తలుపును మెల్లగా తట్టాను.

కొన్ని క్షణాల తర్వాత తలుపు తెరుచుకుంది. తలుపు తెరచిన యువతికేసి చూశాను—రెండు క్షణాలవరకూ.

తేలికగా పసుపురాసుకున్న ఆమె ముఖంలో

కళాకాంతులు నిండిఉన్నాయి. నాగరికత పేరిట దిద్దుకొనే మరే ఛాయలు ఆ ముఖంలో లేవు. ఆమె నొసట తిలకం కుంకుమ కంటే మరోటి ఏదీ పూజనీయమైంది కాదని నిరూపించ గలిగింది. తేలికగా ముడివేసుకున్న పొడి శిరోజా లలో మల్లెపూలు చిరునవ్వు నవ్వు తున్నాయి. పవిత్రతకు క్రీనీడగా తెల్లటిచీరా, లేసునువు రవికె ధరించి నాకళ్లకు ఆమె ఒక భారత స్త్రీ రత్నంగా కనిపించింది.

(పరాయి స్త్రీని, అందులోనూ ఒక మిత్రుడి ధర్మపత్నిని ఇలా వర్ణించడంలో న్యాయం లేదు. కాని, మంచిని మంచిగా చెప్పుకోవడంలో తప్పు లేదనుకుంటాను.)

"రాజారావు ఉన్నారా?" అని ప్రశ్నించాను.

"మీరు....మీరు....?" అంటూ తడబడిం దామె. ఆమె కంఠంలో కాఠిన్యం కనిపించలేదు.

"నా పేరు నరసింహం" అన్నాను.

ఆమె నా పేరు వినగానే మందస్మిత అయింది.

"రండి లోపలికి. వారిప్పుడే బజారుకు వెళ్లారు. కొంతసేపటిలో వచ్చేస్తారు" అని ఆహ్వానించింది.

సంశయం నన్ను వేధించింది. మౌనం నా అంతరాత్మను ప్రశ్నించింది—'బాగేనా?' అని.

"ఫరవాలేదు, లోపలికి రండి! మిమ్మల్ని గురించి వారు అంతా చెప్పారు. ఇంతవరకూ మీకోసం ఎదురుచూసి, ఇప్పుడే బజారువెళ్లారు."

ఇంటిలో ప్రవేశించాను. వాకిలిలోని వాలు కుర్చీలో వున్న కాగితాలనూ, కలాన్నీ చేతికెత్తుకుని, "కూర్చోండి" అని చెప్పి, ఆమె లోపలికి వెళ్లింది.

వాలు కుర్చీలో కూర్చుని, పరిసరాలన్నీ చూడ సాగాను.

తెలుగు దిన పత్రికను తీసుకొచ్చి యిచ్చిం దామె. చూస్తూ ఉండిపోయాను. లోపలి పను లలో మునిగిపోయింది గాబోలు—తరుచూ దగ్గు పొరలు నా చెవిని సోకాయి.

కొన్ని నిమిషాలకల్లా రాజారావు కూరగాయల సంచీని చేతబట్టుకుని వచ్చాడు.

"సింహం! వచ్చి చాలాసేపయిందేమిటి?" అని ప్రశ్నించాడు. లేదు యిప్పుడేనని జవాబిచ్చాను.

చిరుచిగుళ్లు రెమ్మలై, కొమ్మలైనంత వరకూ మా జీవన లీలను ఒకరి కొకరు చెప్పు కున్నాం—కొంతసేపటి వరకూ.

అంతలో ఆమె కాఫీ, ఫలహారమూ మాయిద్ద రికీ పట్టుకొచ్చింది. వద్దన్నా, కొట్టి నన్ను తినిపించాడు రాజారావు.

రాజారావుకు పెళ్లి అయిన విషయం నాకు తెలును. అయిదేళ్ల క్రితం అతడికి పెళ్లయింది. ఉద్యోగం యిబ్బందుల వల్ల, నేను అతని పెళ్లికి వెళ్లలేక పోయాను. ఆ తర్వాత యిప్పుడే కలుసు కుంటున్నాను. వాడికి తగిన ధర్మపత్ని అని



నటరాజ్, శకుంతల: భరతనాట్యం

ఫోటో—ఎన్. రామకృష్ణ (మాయురమ్.)

అంగీకరించాను. అతన్ని అలా పరిహసించేశాను కూడా! రాజారావు తన ధర్మపత్ని విషయంలో తన అదృష్టాన్ని మెచ్చుకున్నాడు. ఆమె పేరు లక్ష్మి.

నా పెళ్లిమాపుల విషయం గురించి అడి గాడు. శుభంగా జరిగిందని చెప్పాను. బెజవాడ వెళ్లిన తర్వాత ముహూర్తపు పత్రికను పంపిస్తా నని చెప్పాను.

రెండు గంటల కాలం గడిచిన పిదప, వాళ్ల వద్ద సెలవు తీసుకోబోయిన నాకు ఓ నిర్బంధం వచ్చి పడింది.

"ఈ పూట మాయింట్లో భోంచేయుందే, నువ్వు యిక్కడినుంచి కదలడానికి వీలులేదు" అన్నాడు రాజారావు.

వీల్లేదనిచెప్పాను. కానీ చివరికి ఆమె—లక్ష్మి—రంగంలో ప్రవేశించింది.

"వీల్లేదండీ! మీరు చిరకాలం తర్వాత మా యింటికి వస్తున్నారు. పిడికెడు అన్నం పెట్ట కుండా మిమ్మల్ని వెళ్లనివ్వడంలో మాకు తృప్తి వుండదని మీరు గ్రహిస్తే—అంతేచాలు!" అంది.

"ఇంకోసారివచ్చినప్పుడుమీయింట్లోతప్పక.." అంటున్న నా మాటలు ముగియక ముందే ఆమె ఇలా అంది:

"దేవన్న స్వరూపానికి రూపంలేదన్న సామెత ఒకటి వుంది. అందులో నాకు పూర్తిగా నమ్మకం వుంది గూడా! కాబట్టి, నాకోసమైనా మీరీ పూట తప్పక భోంచేసి తీరవలసిందే! మీకు తోబుట్టువంటూ ఒక సోదరి ఇలా బలవంతం చేస్తే కాదనే వారా?"

ఆమె మాటలు వినగానే నా శరీరం ఒక్కసారి గగుర్పాటుచెందింది. అప్రయత్నంగా ఆమెముఖం లోకి చూశాను.

కోరికలన్నీ నెరవేర గల్గినవి కావు. అలాగని పూర్తిగా త్యజించగలగాలని కూడా గాదు.

(తరువాయి 56 వ పేజీలో)

## సాహసి లక్ష్మి

కట్టేనా ఆగని కన్నీటి ప్రవాహాన్ని అపారంగా సాగనియ్! వాటిని మిగుల్చుకొని యింట తీసుకుపోవద్దు లచిమీ! నేనూ అదేపనిచేసొచ్చినా!

లా, బయలుదేరు. . .'' అని, ముత్యాలు సత్య లక్ష్మిని వెంటబెట్టుకుని మామిడితోట పక్కగా నడక సాగించాడు. సత్యలక్ష్మి పదిసార్లన్నా తను పుట్టి పెరిగిన పూరువంక చూసింది. అమ్మ అయ్య అంతా గుర్తుకొచ్చారు. బావురు మని ఏడిచింది! కాని, ముత్యాలు గమనించలేదు. కళ్ళు తుడుచుకుంది! 'జీవితంలో ఇంతకు మునుపుగాని, ఇకముందుగాని సంభవించే అవ కాశం లేని ఘటన'! తన నిరణయం మంచిది— ఇట్టాంటి దుక్కం తాతికాలకంగా ఉండేదే! కాని, తన నిరణయం తన బతుకు బాటను శాసివతంగా ఏర్పరుసుతుంది.....'

బాగా దూరమై పోయిన ముత్యాలును. కలవటానికి గబ గబ అడుగు లేసింది సత్యలక్ష్మి. ముత్యాలు లక్ష్మిచేతిని తన చేత్తో పట్టు కున్నాడు. ★


స్థాపితం 1920
రెడ్డి అండ్ కో. (రిజిష్టర్డు)
గోపాలపురం
తూ. గో. జిల్లా
కుష్ఠు మేహపాద బొల్లి వగైరా చర్మ సుఖ వ్యాధులకు ప్రత్యేక చికిత్స.
శాస్త్రీయ—
ఆయుర్వేద ఔషధములు లభించును
→ కేటలాగు సలహా ఉచితము



సినిమా నటులు
మీరు సినీకారులుగారిచే, నెలకు మంచివరుమానం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.
BOMBAY FILM SERVICE
(W.A.P.) Phagwara (N.R.)


## ఆత్మవంచన

(51వ పేజీ తరువాయి)

ఏకాకిగా జన్మించిన నాకు, తోబుట్టువుగాని ఒక సోదరి ఉంటుందనడంలో ఎంతటి మధుర మైన అనుభూతి!

నా చూపుకు రామారావు ముఖం మసకగా కనిపించింది.

''సింహం!—ఈ పూట నీకీ సంకెళ్ళు తప్పవు. లక్ష్మి ఉచితమని భావించేదాన్ని నేనెప్పుడూ కాదనను. కంటతడి తుడుచుకో!'' అన్నాడు రాజారావు.

''లేచిరండి! భోజనం రెడీ!'' అని అవతల నుండి లక్ష్మి కంఠం వినిపించింది.

నాకు నవ్వాలో, ఏడవాలో తెలియలేదు.

• • •

''ప్రియమిత్రుడు నరసింహంకు—

నువ్వు పంపిన వివాహ శుభలేఖ అందింది. శుభకార్యం చేసుకోబోతున్న నిన్ను అభినందిస్తూ నీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆశిస్తున్నాను.

నా మనస్సు ఏమీ బాగుండని కారణంచేత నీ పెళ్ళికి రాలేకపోతున్నందుకు, మరేమీ బాధ పడకు. నా మనస్సులోని వేదనను ఎవరి తోనూ చెప్పుకోలేని స్థితిలో ఉన్నానిప్పుడు.. అయినా, చిరకాలమిత్రుడివి కాబట్టి, నాబాధ ను విని, అర్థం చేసుకో కలిగినవారు— నీకంటే మరొకరు నాకీ ప్రపంచంలో ఉండరని నాకు తెలుసు. అందుకే—ఏకాకినైన నన్నుగురించి ఈ ఉత్తరం మూలంగా తెలియ జేస్తున్నాను.

నిజమే, నేనిప్పుడు ఏకాకిని! తోడునీడను జీవిత భాగస్వామిని కోల్పోయిన వ్యక్తి ఏకాకి గాక మరింకేమిటి?

సింహం!

ఏమిటో వ్రాస్తున్నానని ఆశ్చర్యపోకు. సావధానంగా చదివి అర్థం చేసుకో! మొన్నీ మధ్య నువ్విక్కడికి వచ్చినప్పుడు నన్ను కొన్ని మాటలడిగావు—నీకు జ్ఞాపకముందా?

'దేశంలో పేరుమోసిన రచయిత వయ్యావు. చేతినిండా సంపాదిస్తున్నావు. అయినా ఆనందం అదీ నీలో ఎక్కడా కనిపించదేం? పదేండ్లనాటి లాగే ఉన్నావేం?' అని అడిగావు.

నీ ప్రశ్నలకు నేనప్పుడే జవాబివ్వాలని ఉబలాట పడ్డాను. కాని, నాలోని చెడుగుణా అను నేనే నోరువిప్పి ఎలా చెప్పగలను? ఇప్పుడు రాస్తున్నాను......

నిజంగా సాహిత్యం ఈలాంటిదని నాకు పూర్తిగా తెలియదు. లక్ష్మి నన్ను చేపట్టక ముందే చిన్న కథలనూ, వ్యాసాలనూ తరుచూ రాస్తూ ఉండేదని తెలిసింది. సంసారంలో ప్రవేశించిన తర్వాత గూడా రచనలు సాగించింది. కాని అందులో మార్పు జరిగింది. వ్రాయడం తను వ్రాసినా, పేరు మాత్రం నాదే ఉండాలని పట్టు పట్టింది. మొదట అలా వీల్లేదని కోరాను. లక్ష్మి వదనం వాడిపోయింది. 'భారత స్త్రీకి భర్తే భగవంతుడు. తన భర్త గౌరవ ప్రతిష్టలు ఆమెకు గర్వకారణం. ఆనందదాయకమైనవి. నేనూ అదే వాంఛి స్తున్నాను. మీరు ఉండగా, నాకు పేరు ప్రతిష్ఠలు రావడంలో న్యాయం లేదు. కాకుంటే వ్రాయడం మానుకుంటాను. ఆ తర్వాత మీ యిష్టం' అంది లక్ష్మి. నేను, ఆమె ఆత్మ సంతృప్తికోసం సరే అన్నాను. లక్ష్మి నిజంగా నాభాగ్యలక్ష్మి. తీరిక ఉన్న సమయాలలో వ్రాయసాగింది. ఆమె శ్రమ ఫలించింది. అన్ని పత్రికలలోను ఆమె వ్రాసి పంపే రచనలు నా పేరిట ప్రచురిత మయ్యాయి. అలా నేను గొప్ప రచయితగా చెలామణి అయ్యాను.

అయితే, రచనల ప్రతిఫలాలను ముట్టుకుం టున్నప్పుడల్లా ఆత్మవంచన చేసుకుంటున్నట్లు కుంగిపోని సమయం లేదు. కాని—

నరసింహం!

నాకోసం, నా ఆనందంకోసం—జీవిస్తూ శ్రమించిన నాభాగ్యలక్ష్మి నన్ను ఏకాకిగా విడిచిపెట్టి వెళ్ళి పోయింది. అవును. ఈ లోకం విడిచే వెళ్ళిపోయింది. ఏ డబ్బుకోసం శ్రమించిందో, ఆకూడబెట్టిన డబ్బుతోనైనా నేనామె శరీరాన్ని నిలబెట్టుకోలేక పోయాను.

ఇక నేనేమీ రాయలేక పోతున్నాను. ఒక్క మాట—

ఇక మీదట—ఏ పత్రికలోనూ—నా పేరు గల రచనలను నువ్వు చూడలేవు.

నన్ను క్షమించు.

రాజారావు.''

మిత్రుడి ఉత్తరం చదివి పూర్తిచేసిన నాకళ్ళనుండి రెండు నీటిబొట్లు ఆ ఉత్తరం మీద రాలాయి........ ★


తాంబూలములకు
[illegible] లవంగము యిప్పుడు అవసరములేదు.
రుచి


సుగంధ ద్రవ్య సముదాయము.
పచ్చకర్పూరం, కుంకుమ పువ్వు చేర్చబడినది.
అన్ని కిరాణా కొట్లలో దొరుకును.
కిళ్లీకొట్లలో వాడబడుచున్నది.
¼ పౌ. రు. 3—25, పోస్టేజి అదనం.
నానాకాస్మటిక్సు, విజయవాడ—2.